క్లుప్తంగా

ఏలూరు వన్‌టౌన్‌లో ఫుట్ పెట్రోలింగ్



వన్‌టౌన్‌లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

ఏలూరు టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపట్టామని డీఎస్పీ ఈ.శ్రీనివాసులు తెలిపారు. ఎస్పీ డి.మేరీప్రశాంతి ఆదేశాల మేరకు ఏలూరు వన్‌టౌన్ ప్రాంతంలో ఏలూరు వన్‌టౌన్ సీఐ ఎస్ రాజశేఖర్, ఎస్సైలు లక్ష్మణ్‌బాబు, నవీన్‌కుమార్, సాయుధ బలగాలతో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. గాంధీ మైదానం, రామకోటి, దక్షిణపువీధి, చిరంజీవి బస్టాండ్, వంగాయగూడెం మీదుగా కుండిసెంటర్ వరకు ఫుట్‌పెట్రోలింగ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఏలూరు వన్‌టౌన్ ప్రాంతంలో ప్రజలంతా భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలని డీఎస్పీ శ్రీనివాసులు కోరారు. రాజకీయ పార్టీలపై ఉన్న అభిమానంతో గొడవలకు దిగడం, ఇతర పార్టీల నాయకులును దూషించడం వంటి వాటికి పాల్పడొద్దని ప్రజలను కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎన్నికల నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న విమలారెడ్డి

ఏలూరు టౌన్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఆర్‌పేటలోని రెడ్‌క్రాస్ మందుల షాపు ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏపీ క్రైస్తవ స్వచ్ఛంద బోధకురాలు వైఎస్ విమలారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రెడ్‌క్రాస్ సొసైటీ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో స్వచ్ఛందంగా ప్రజలకు సేవలందిస్తున్న ఏకైక సంస్థ రెడ్‌క్రాస్ అన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవిలో పాదచారులు, కార్మికులకు తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. వడగాల్పులకు ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి కేబీ సీతారామ్, ట్రెజరర్ రేపూరి శివప్రసాద్, డాక్టర్ జే.స్పందన, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు టి.రామారావు తదితరులు ఉన్నారు.

సచివాలయాలు.. గ్రామ స్వరాజ్యానికి నెలవు

ప్రజలకు 540కి పైగా సర్కారీ సేవలు చేరువ

ఏలూరు టౌన్: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇంటిముంగిటకే తీసుకొస్తూ.. సచివాలయ వ్యవస్థను రూపుదిద్ది విజయవంతంగా అమలు చేసి చూపించారు. సచివాలయ వ్యవస్థకు అనుసంధానంగా వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి, ప్రజల గడప వద్దకే ప్రభుత్వ సేవలు తేవటం ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచింది వైఎస్సార్ సీపీ సర్కారు. ఏలూరు నియోజకవర్గంలోనూ గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేయటం ద్వారా ప్రజలకు సేవలను మరింత విస్తృతం చేశారు.

ప్రజలకు ఉత్తమ సేవలు

ఏలూరు నగరంలోని 50 డివిజన్ల పరిధిలో 79 సచివాలయలను ఏర్పాటు చేశారు. వీటిలో 17 ఆధునిక సౌకర్యాలతో కూడిన సచివాలయ భవనాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెండున్నరేళ్ల కరోనా విలయంలో కొట్టుకుపోగా, మిగిలిన కాలంలో సుమారుగా 14 సచివాలయ భవనాలను నిర్మించారు. ఒక్కో సచివాలయాన్ని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించి ప్రజలకు ఉత్తమ సేవలు అందుబాటులోకి తెచ్చారు.



శనివారపు పేట గ్రామ సచివాలయం -1



శనివారపు పేట గ్రామ సచివాలయం -2

540కిపైగా సేవలు

గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రభుత్వ సేవలు విస్తృతం చేశారు. ప్రతి సచివాలయంలోనూ 540కి పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. పెన్షన్ దరఖాస్తు, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ సర్టిఫికెట్, కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, విద్యుత్ బిల్లులు చెల్లింపులు, రేషన్ కార్డు దరఖాస్తు ఇలా అనేక రకాల ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉన్నాయి. తాజాగా జగనన్న ఇళ్ల స్థలాలకు సంబంధించి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు సైతం చేసి లబ్ధిదారులకు రోజుల వ్యవధిలోనే వారి చేతుల్లో పెట్టారు.



శనివారపు పేట గ్రామ సచివాలయం -3



శనివారపు పేట గ్రామ సచివాలయం -4

ఇంటి సమీపంలోనే సేవలు



ప్రభుత్వం అందించే ఏ పథకానికైనా ఆన్‌లైన్ దారఖాస్తు చేసుకునేందుకు సచివాలయానికి వెళితే సులువుగా పని అవుతుంది. వలంటీర్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా, వాటిని పరిశీలించి ప్రభుత్వం పథకాన్ని మంజూరు చేస్తోంది. గతంలో ఇలాంటి సౌకర్యం లేకపోవటంతో ఇబ్బందులు పడాల్సి వచ్చేది.

– ఎస్‌కే కరీం, ఏలూరు వన్‌టౌన్

దేశానికే ఆదర్శనీయం



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమల్లోకి తెచ్చిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం. గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ సచివాలయాలు ఏర్పాటు చేయటం ద్వారా ప్రజలు తమ ఇంటి సమీపంలోనే ప్రభుత్వ సేవలన్నీ పొందే అవకాశం ఏర్పడింది. అవినీతికి తావులేకుండా అత్యంత పారదర్శకంగా సేవలు అందుతున్నాయి.

– పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్

పేదవర్గాలకు ఎంతో మేలు



పేదవర్గాల ప్రజలు గతంలో ఏదైనా ప్రభుత్వ సేవలు కావాలంటే పనులు మానుకుని మరీ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో పేదలు ఎవరూ ఉపాధి కోల్పోయే పరిస్థితి లేకుండా ఇంటి వద్దకే ప్రభుత్వం అందించే పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయి.

– పిట్టా ధనుంజయకుమార్, ఏలూరు

బీజేపీ ప్రభుత్వ దాడులను వ్యతిరేకించాలి

ఏలూరు (టూటౌన్): బీజేపీ ప్రభుత్వ పాసిస్టు దాడులకు వ్యతిరేకంగా మేడే కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఇప్టూ అనుబంధ గౌతమి ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మేడే జెండాను ఆవిష్కరించారు. బద్దా వెంకట్రావు, యర్రా శ్రీనివాసరావు, వాడపల్లి పద్మ, ఘడసాల రమణ, అనసూయమ్మ, సుజాత, చిన్నరాణి, తోట రాణి, ఎం పద్మ, కె.రాణి పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో ఎస్‌ఈబీ దాడులు

ఏలూరు టౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏలూరు జిల్లాలో దాడులు చేసింది. ఎస్పీ డి.మేరిప్రశాంతి, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు ఆదేశాల మేరకు ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం, చింతలపూడి, కై కలూరు, నూజివీడు ఎస్‌ఈబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేశారు. 18 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. 8 చోట్ల కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. 16 కేసులు నమోదు చేసి 55 లీటర్ల నాటుసారా, 2800 లీటర్ల బెల్లపుఊట స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. డ్యూటీపెయిడ్ మద్యానికి సంబంధించి 70.3 లీటర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో 12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



ఆదివారపుపేటలో ప్రచారం చేస్తున్న రియాజ్ అలీఖాన్

ఏలూరు టౌన్: రాష్ట్రంలో మరోసారి సంక్షేమ పాలన కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ ఏలూరు నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు రియాజ్ అలీఖాన్ కోరారు. ఏలూరు 46వ డివిజన్‌లో ఆదివారపుపేట ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌లను ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

బాలకృష్ణ శర్మకు డాక్టరేట్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన జ్యోతిష సిద్ధాంతి గుడిమెట్ల బాలకృష్ణ కిషోర్ శర్మ జ్యోతిష శాస్త్రంలో చేసిన కృషికి విశ్వవేద విద్యాపీఠం అంతర్జాతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. విశ్వవేద విద్యాపీఠం అనుబంధ సంస్థ బెంగళూరుకు చెందిన శ్రీ రామానుజ గరుకుల జ్యోతిష సాముద్రిక సంశోధన కేంద్రం ఈ నెల 1న బెంగళూరులో బాలకృష్ణ కిషోర్ శర్మకు జ్యోతిష అవధాని పురస్కారం, సర్టిఫికెట్ ప్రదానం చేసింది. వచ్చే ఆగష్టు 18న నిర్వహించే జ్యోతిష సభలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తామని యూనివర్శిటీ ప్రతినిధులు ప్రకటించారు.

అవ్వాతాతలకు తప్పని అవస్థలు



ఎన్‌ఆర్‌పేటలో బ్యాంకు మెట్లు ఎక్కేందుకు అవస్థలు పడుతున్న వృద్ధురాలు



దూరపు ప్రాంతాల నుంచి బ్యాంకుకు ఆటోలో వచ్చిన పింఛన్‌దారులు



బ్యాంకులు మెట్లెక్కే పరిస్థితి ఏర్పడిందంటున్న పింఛనుదారు

ప్రతి నెలా ఒకటో తేదీ రాగానే కడుపులో నీరు కదలకుండా వలంటీర్ ద్వారా ఇంటి వద్దే పింఛన్ తీసుకునేవారు. ఐతే టీడీపీ నేతల చర్యల వల్ల ఈసీ బ్యాంకులో పింఛన్ డబ్బులు వేసేలా ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చింది. ఈనేపథ్యంలో పండుటాకులు బ్యాంకులు వద్ద పడిగాపులు, అవస్థలు పడే పరిస్థితి ఏర్పడింది. మండుటెండల్లో వృద్ధులు బ్యాంకుల వద్ద నానా అవస్థలు పడ్డారు. కొన్ని బ్యాంకుల్లో రద్దీ ఎక్కువగా ఉంది. రేపు రండంటూ అధికారులు వెనక్కి తిరిగి పంపించారు. గురువారం ఏలూరు నగరంలోని వివిధ బ్యాంకుల వద్ద వృద్ధులు ఎక్కలేని మెట్లు, పడిగాపులు పడుతున్న దృశ్యాలు ఇవి.

– ఫొటోలు: సాక్షి ఫొటోగ్రాఫర్/ఏలూరు

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	24	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	18	చిక్కుడు కాయలు	94
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	48
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	04-06
బెండకాయలు	24	కంద	64
పచ్చిమిర్చి	48	బీట్‌రూట్	40
కాకర కాయలు	34	కీరా దోస	34
బీరకాయలు	28	ఫ్రెంచ్‌బీన్స్	152
బీరకాయలు (పందిరి)	34	అల్లం	170
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	34-48	పాలకూర	12
దొండకాయలు	32	చుక్కకూర	15
బంగాళదుంపలు	32	తోటకూర	10
ఉల్లిపాయలు	24	గోంగూర	07
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	18	బఠాణి	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	36

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	30
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	38
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	38
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	34

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.15	4822	33
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	30
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	30
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	30
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	32
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	31
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	16
ఏలూరు -తిరుపతి	16.00	4830	16

హిందీ నికేతన్ వజ్రోత్సవాలు ప్రారంభం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలోని హిందీ నికేతన్ వజ్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు వి.వెంకట స్వామి మాట్లాడుతూ పిన్నింటి సత్యనారాయణ ఈ హిందీ నికేతన్‌ను ప్రారంభించి ఎంతోమంది హిందీ గురువులను సమాజానికి అందించారని తెలిపారు. రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిన్నింటి సత్యనారాయణ ఆదర్శాలను కొనసాగించడానికి ఆయన కుమార్తె కవితాకుమారి, అల్లుడు వెంకటస్వామి తమ ఉద్యోగాలను సైతం విడిచిపెట్టి హిందీ నికేతన్ ద్వారా సామాజిక సేవ కొనసాగిస్తున్నారని కొనియాడారు. హిందీ నికేతన్ కరస్పాండెంట్ కవితా కుమారి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత 75 సంవత్సరాల్లో 65 వేల మందికి పైగా విద్యార్థులు హిందీ విద్య అభ్యసించి హిందీ పండితులుగా, హిందీ అధికారులుగా, హిందీ అనువాదకులుగా ఉపాధి పొందుతున్నారని వివరించారు. కార్యక్రమంలో హిందీ నికేకతన్ పూర్వ విద్యార్థులైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఓబుల్ రెడ్డి, బి.వెంకటరత్నం, హిందీ పండితులు ఎస్ లక్ష్మణ్ కుమార్, బి.ఉమామహేశ్వరరావు, పి.నాగరాజు, సీహెచ్ చేతన్, ఎండీ ఖాజా మొహిద్దీన్, ఎస్ గీత, టి.హిమబిందు, ఎస్ మాధవిలత, పి.లలితాంబ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఘన విజయానికి కృషి

దెందులూరు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కు మార్ భారీ విజయాని కి అందరూ ఐక్యంగా కృషి చేద్దామని ఏలూ రు ఎంపీ కోటగిరి శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం దెందులూరులో గ్రామ వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి ఆయన విచ్చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఎంపీటీసీ తాళ్ళూరి నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి ఉన్నారు.

దోసపాడులో 10 మంది వలంటీర్ల రాజీనామా

దెందులూరు: దెందులూరు మండలం దోసపాడు గ్రామ సచివాలయంలో 10 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఎంపీడీఓ పీ.శ్రీలతకు తమ రాజీనామా పత్రాలు అందజేస్తామని వారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, నాయకులు సురేష్, మారయ్యను వారు మర్యాదపూర్వకంగా కలిశారు.

మంచికి, చెడుకి మధ్య యుద్ధం

పెదవేగి : నేడు జరిగేది మంచికి చెడుకి మధ్య జరిగే యుద్ధమని ఒక పక్క 94 కేసులున్న దుర్మార్గుడు.. మరో పక్క చదువుకున్న విద్యావంతుడు మీ బిడ్డ ఎవరు కావాలో మీరే ఆలోచించుకోండి అంటూ వైఎస్సార్‌సీపీ దెందులూరు నియోజకవర్గ అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెదవేగి మండలం భోగాపురం, అమ్మపాలెం, పినకడిమి, కొప్పాకలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ తాతా రమ్య, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, కొప్పాక సొసైటీ అధ్యక్షుడు చల్లగొళ్ళ భూస్వామి, భోగాపురం సర్పంచ్ దిమ్మిటి నాగమల్లేశ్వరి, అమ్మపాలెం సర్పంచ్ దేవరపల్లి యేసుమరియమ్మరాజు, ఎంపీటీసీ యర్రా అనురాధ కోటేశ్వరరావు, పినకడిమి సర్పంచ్ పలగాని సునీత శ్రీనివాస్, ఎంపీటీసీ గెడ్డం సుజాత పాల్గొన్నారు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

దెందులూరు : వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి గురువారం పోతునూరులో ప్రచారం చేశారు. విజయవాడ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, సర్పంచ్ బోదుల స్వరూప్, డీఎస్ వీడీ ప్రసాద్ (బజ్జి), రమాదేవి,పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సున్నా ఆశీర్వాదం, ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు గూడపాటి శ్రీనివాస పవన్‌కుమార్, డీపీఆర్‌కే చౌదరి, ఎంపీటీసీ సున్నా నరేష్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు తలారి రామకృష్ణ,పార్టీ జిల్లా కార్యదర్శి సున్నా సుధీర్, వాసే డొమినిక్, రమేష్, బత్రాజు సత్యనారాయణ, లింగాల రవి, బుద్దా అర్జున, బీశెట్టి నూకరాజు పాల్గొన్నారు.



భోగాపురంలో ప్లకార్డు తయారుచేసి అబ్బయ్యచౌదరికి చూపుతున్న చిన్నారి